జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 28 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10

## సిఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్



-సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 5లో..



## డబుల్ బెడ్‌రూం ఇళ్లలో..
# అవకతవకలు

వివరాలు 8లో..

- గత ప్రభుత్వం లో ఇండ్లు ఉన్నావాళ్ల కే ఇండ్లు..!!
- డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలు.....
- ఇంటికి తాళం ఇల్లుకు బేరం...!!
- ఇల్లు ఉన్నవాళ్లకి ఇల్లు ఇవ్వడంతో
- తాళాలు తీయక పడబడ్డ ఇండ్లు....!! పట్టించుకోని ప్రస్తుత ప్రభుత్వ అధికారులు......!!
- స్థానిక మంత్రి కలగ చేసుకొని అనర్హులను తొలగించి అర్హులకు ఇండ్లు కేటాయించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ....!!

## ఇంటికి తాళం ఇల్లుకు బేరం...!!



మోతె మార్చి 27( ప్రజా జ్యోతి ):గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మోతె మండల కేంద్రం లో అప్పుడు ఉన్న గ్రామ సర్పంచ్ చొరవ కూడా లేకుండా అధికారం ఉందని అహంకారంతో ఇష్టారాజ్యంగా ఇండ్లు ఉన్న వాళ్ళ కే ఇండ్లు పంచి పెట్టింది. గత ప్రభుత్వం మోతె మండల పరిధిలోని గ్రామలైన అప్పన్న గూడెం, విభాలపురం, మోతె,గ్రామాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించింది. ఇందులో భాగంగా మోతే మండల కేంద్రంలోని 90 ఇండ్లను కేటాయించగా అందులో 64 ఇండ్లకును పూర్తి చేసి మిగిలిన 6 ఇండ్ల కు రాడ్ బెండింగ్ చేసి

## చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలి :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వివరాలు 7లో..



## ఉగాదికి రాష్ట్ర వ్యాప్తంగా
# సన్న బియ్యం పంపిణీ

-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం
-రాజీవ్ ప్రాంగణం లో జరుగు సభను విజయవంతం చేయాలి
-రామస్వామి గుట్ట దగ్గర సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు పరిశీలన
-రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ

వివరాలు 8లో..



# వామ్మో...కోతులు..!

**ఇండ్లలో చొరబడి దాడులు..!!**

**గాయాల పాలవుతున్న జనం, పట్టించుకునే వారెవరో మరి**



**మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):**మండలంలోని జంకుతండా లో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి.... ఇండ్లలో ప్రవేశించి అందిన కాడికి చిందర వందర చేస్తున్నా యి... అదిలించబోతే మహిళలు, పిల్లలపై దాడులు చేసి గాయ పరుస్తున్నాయి. రెండేళ్లుగా ఈ సమస్యపై విన్నవించి నా పట్టించుకునే నాథుడు అయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. వేలాది కోతులు గ్రామంలో సంచరిస్తూ ఇండ్లలో ప్రవేశించి వస్తువులను అపహరించుకుపోతున్నాయి. ఆహార వస్తువులను వస్తువులను ఆరగించడంతోపాటు చిందరవందర చేస్తున్నాయి. దాడులు చేస్తుండడంతో రాబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను పట్టుకొని అడవులలో వదలాలని గ్రామ ప్రజలు కోరుతున్నా రు.


## ఎల్లయ్య మృతి అత్యంత బాధాకరం :

**చైర్పర్సన్ తిరుపతమ్మ సుదీర్.**




**నడిగూడెం మార్చి 27 ప్రజా జ్యోతి:** నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దేవరంగుల ఎల్లయ్య మృతి అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిమిత్తం మార్చురీ వద్ద ఉంచిన ఆయన మృతదేహాన్ని గురువారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసేవాడన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు, వారి వెంట నడిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం మల్లేష్ యాదవ్, వల్లెపు శ్రీనివాస్, గుంజా తిరుమలేష్, గ్రామస్తులు పల్లపు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం



**కోదాడ టౌన్, మార్చ్ 27 (ప్రజా జ్యోతి):**కోదాడ మండలంలో నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పూజలు, అన్నదానం నిర్వహించారు. అనంతగిరి మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, పద్మావతి కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. అల్సకాని శ్రీనివాసరావు, సుజాత, అన్వేష్ లు పులిహోర ప్రసాదానికి దాతలుగా వ్యవహ రించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, పూజారి సాయి శర్మ, పాలడుగు వెంకటేశ్వర్ రావు, బాలరాజు, అల్సకాని శరభేశ్వరరావు పాల్గొన్నారు.



# మే 17,18,19తేదీలలో కల్లేపల్లి బంగారం మైసమ్మ తల్లి జాతర

**దామరచర్ల, మార్చి 27,( ప్రజాజ్యోతి ):** దోమచెర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న బంగారు మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలను మే 17, 18,19వ తేదీలలో నిర్వహించేందుకు పాలకమండలి,గ్రామ పెద్దలు,అధికారులు నిర్ణయించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. గురువారం దేవస్థానం వద్ద చైర్మన్ ధీరావత్ దస్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అందరి ఆమోదంతో జాతర తేదీలను ఖరారు చేసినట్లు తెలిపారు. ప్రతి రెండేళ్లకో సారి ఆనవాయితీగా నిర్వహించే జాతర మహోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల తోపాటు, మహారాష్ట్ర కర్ణాటక నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. సకల సౌకర్యాలతో జాతర ఏర్పాట్లను ఘనంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్, లింగా నాయక్, ఫాచ్చు నాయక్, భాష నాయక్, పూజారులు వెంకటేశ్వర్లు, లింగ, రామ్మోహన్, మాలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై “ఎర్రజెండా పోరుబాట”

**- పోచంపల్లి - భువనగిరి రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలి**

**- పేరుకపోయినా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**

**- ఇంచార్జ్ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత**




**భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (ప్రజాజ్యోతి)** ప్రజా సమస్యలపై “ఎర్రజెండా పోరుబాట” పట్టింది. భూదాన్ పోచంపల్లి పట్టణం నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి పూర్వపు రోడ్డు అయినా రేవణపల్లి నుండి పెద్దరావులపల్లి వరకు ఏర్పడ్డ రోడ్డు గుంతలను పూడ్చి, ఆ రోడ్డును డబల్ రోడ్డుగా మార్చి వేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలని, మండల పట్టణంలో పేరుకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని పెద్దరావులపల్లిలో పాదయాత్రను ప్రారంభించి, తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రానికి పూర్వపు రోడ్డు అయినా పెద్దరావులపల్లి రోడ్డు డబల్ రోడ్డుగా మారిస్తే జిల్లా కేంద్రానికి అవసరాలరీత్యా వెళ్లేవారికి 8 కిలోమీటర్లు తగ్గుతుందని, టోల్ ప్లాజా సమస్య కూడా తీరుతుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ రోడ్డుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ దవాఖానలో 24 గంటల వైద్యాన్ని అందించాలని, ఇంకా ఆయా గ్రామాల్లో నిర్మాణంలో లేని అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్యాలయాలను నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం సమస్యలతో కూడిన మెమొరండాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మాజీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ , పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నెలకంటి జంగయ్య, కల్మారి బిక్షపతి, పత్తి బిక్షపతి, బోయినపల్లి పుష్పలత, బేతి కమలమ్మ, కోట అశోక్, సామ జంగారెడ్డి, నాయకులు కంజర్ల అశోక్, వారాల మల్లారెడ్డి, కోట రమేష్, ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, రాజు, అనసూయ, మరి సోమయ్య, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, గూని బిక్షపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో సిసి రోడ్ల శంకుస్థాపన

**చిట్యాల మార్చి 27(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం లో వెలిమినేడు, పిట్టంపల్లి,ఆరెగూడెం గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది ముఖ్యంగా ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడం ముందుకు సాగుతుందని ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందేలా ఈ ప్రభుత్వం కృతనిచ్చేయంతో పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,అంతటి నర్సింహ్మా,పిశాటి భీష్మా రెడ్డి,ఏదుళ్ల అజిత్ రెడ్డి, లింగస్వామి,కాటం సత్తయ్య,చిర్రగోని శ్రీశైలం,ఏనుగు సుధాకర్ రెడ్డి,అంతటి రాజు, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి,నాతి స్వామి,పబ్బు గిరి ప్రసాద్,నాతి బిక్షమయ్య, అంశాల శ్రవణ్,గోలి మహేష్,గోలి నరేష్, బైకాని స్వామి,నాగంపల్లి కిషోర్, దశరథ,వెలిమినేడు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఆరెగూడెం ప్రధానోపాధ్యాయులు రేవతి, ఎంపీ ఓ సత్యనారాయణ,పంచాయతీ సెక్రటరీ తాటికొండ లింగ స్వామి, ఆరెగూడెం సెక్రటరీ శారద తదితరులు పాల్గొన్నారు.



# కూలిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ.. వాహనదారునికి గాయాలు

## - నాసిరకం నిర్మాణాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, దుకాణదారులు





**చౌటుప్పల్ మార్చి 27 ( ప్రజా జ్యోతి )** అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో ద్విచక్ర వాహనము పడి వాహనదారునికి గాయాలైన ఘటన చౌటుప్పల్ మున్సిపాలిటీలో గురువారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..కిరాణం షాపులోకి వెళ్లేందుకు షాపు ముందు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని నిలపాడు. కళ్ళు మూసి తెరిచేలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ స్లాబ్ కూలి ద్విచక్ర వాహనంతో పాటు వాహనదారులు డ్రైనేజీలో పడిపోయాడు.అటుగా వెళుతున్న ప్రజలు తక్షణమే స్పందించి ఆ వ్యక్తిని బయటకు తిశారు. ద్విచకు ద్విచక్ర వాహనం దెబ్బతింది, వాహనదారునికి స్వల్ప గాయాలయ్యాయి.అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు నాణ్యత లోపంతో ప్రజల పాలిట శాపంగా మారాయని కూలిన డ్రైనేజీ వద్ద దుకాణదారులు ప్రజలు నిరసన తెలిపారు.కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ట్రాక్టర్ ఆటో ఢీ.... వ్యక్తి మృతి

## - చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ నగేష్ మృతి



**చింతలపాలెం మార్చి 27 (ప్రజా జ్యోతి) :** ట్రాక్టర్ ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చింతలపాలెం మండలంలోని గాంధీనగర్ తండా గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాటికొండ నగేష్ (40) న్యూస్ పేపర్ ట్రాన్స్ పోర్ట్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రోజువారి లాగానే గురువారం ఉదయం న్యూస్ పేపర్ ఆటోలో దొండపాడు నుండి చింతలపాలెం కు వస్తున్న క్రమంలో గాంధీనగర్ తండా వద్ద మిర్చి లోడుతో అతివేగంతో వస్తున్న ట్రాక్టర్.. ఆటో కు టక్కర్ ఇవ్వడంతో ట్రాక్టర్, ఆటో ఢీకొన్నాయి. దీంతో ఆటో డ్రైవర్ తాటికొండ నగేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో సూర్యాపేట గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య, ఆరు సంవత్సరాల కుమారుడు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రలు ఉన్నారు. నగేష్ మృతితో సూర్యాపేట లోని నెహ్రూ నగర్ లో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుని మేనల్లుడు బిక్కుమల్ల ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# సంకల్ప హాస్పిటల్ కోదాడ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ



**కోదాడ టౌన్,మార్చి 27 (ప్రజా జ్యోతి):**సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి రెవిన్యూ తండ్స్ గ్రామ శివారులో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మెడికల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. డా. అపూర్వ గుప్త ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్త్రీ సంబంధ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ... మహిళలకు వచ్చే వివిధ రకాల స్త్రీ సంబంధ సమస్యలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. వివిధ రకాల జాగ్రత్తలు తీసుకోవడం వలన కొన్ని రకాల సమస్యలను దూరం చేయవచ్చు అని తీసుకుని ఆహార నియమాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశ్విని సంకల్ప హాస్పిటల్ మేనేజర్ రంజిత్ కుమార్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం





## - మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

**హాలియా,మార్చి27(ప్రజా జ్యోతి)** రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే హాలియా మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించినట్లు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు.గురువారం ఆకస్మికంగా హాలియా మార్కెట్ లో నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో ముచ్చటించారు. హాలియా లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి అని ఈ ప్రాంత రైతులు నా దృష్టికి తీసుకు వచ్చారని వారికి కనీస మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతోనే హాలియా వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి రైతులకు తెలిపారు.జిల్లా మొత్తంలో మన హాలియా మార్కెట్ లోనే పెద్ద ఎత్తున కందులు కొనుగోలు జరగడం అభినందనీయమన్నారు. కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు.మార్కెట్ లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీ సభ్యులపై ఉందని తెలిపారు.ఇప్పటివరకు ఈ కందుల కొనుగోలు కేంద్రానికి ఎన్ని క్వింటాళ్ల కందులు వచ్చాయో మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.కందుల కొనుగోలు కేంద్రంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇప్పటివరకు హాలియా మార్కెట్ కు ఎన్ని క్వింటాళ్ల కందులు వచ్చాయో అధికారులు నాయకులు జానారెడ్డికి వివరించారు.హాలియా మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత ఇప్పటివరకు 283 మంది రైతులు 7110 బస్తాల కందులు తెచ్చారని తెలిపారు.3555 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేసినట్లు చెప్పారు.అనంతరం స్థానిక నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి రైతులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,డిసిసి కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, గౌని రాజా రమేష్,కోట నాగిరెడ్డి, మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**భువనగిరి,మార్చ్ 27 (ప్రజాజ్యోతి)**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తున్నట్లు వస్తున్న ప్రచారం నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్వర్యంలో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు,తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గురువారం తెలిపాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు చేయడం కోసం ఆత్మబలి దానాలు చేసుకుంటున్న క్రమంలో తల్లి సోనియా గాంధీ ఒప్పించి వెంటనే తెలంగాణను ప్రకటించేందుకు కృషి చేశారని ఆమె రుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిందని అన్నారు అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కల్పిస్తే ఆనాడు ఆయన చేసిన పోరాటాన్నికీ గుర్తించి న్యాయం చేసిన వాళ్ళు అవుతారని అందుకోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈనేపథ్యంలోనే ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు . రాజగోపాల్ రెడ్డికి మంత్రిగా అవకాశం,దక్కడంతో మునుగోడు నియోజకవర్గం తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ మాజీ కోష్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషా పాల్గొని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాపిరెడ్డి



**కోదాడ టౌన్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోదాడ మండలం రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన అన్యం పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిజామాబాదులో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు హేమంతరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మహాసభలు జరిగాయని, ఈ సభల్లో తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వివరించారు.

## ప్రజలను ఇబ్బంది పెడుతున్న తహశీల్దార్ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి : థామస్.



**నడిగూడెం ,మార్చి 27 ,ప్రజా జ్యోతి:**.రోజులపడి తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగిన కార్యాలయ సిబ్బంది కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో కావాలని జాప్యం చేస్తున్నారని వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నడిగూడెం గ్రామానికి చెందిన బూరుగడ్డ థామస్ అన్నా రు. గురువారం నడిగూడెంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అందిస్తున్న రుణాల కొరకు అవసరమైన సర్టిఫికెట్లకై వారాల తరబడి కార్యాల యం చుట్టూ తిరిగిన సర్టిఫికెట్లు మంజూరు చేయటం లేదని ఆరోపిం చారు. సర్టిఫికెట్లకై కార్యాలయానికి వచ్చిన వారిని అవసరం లేని ఆధారాలను అడుగుతూ సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా నడిగూడెం తహశీల్దార్ కార్యాలయంలో ఆధారాలు అడుగుతున్నారని పై అధికారులు విచారించి, ప్రజలు ఇబ్బంది పడకుండా సర్టిఫికెట్లు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పథకానికి చివరి తేదీ దగ్గర పడటంతో దరఖాస్తు చేసుకునేందుకు సకాలంలో సర్టిఫికెట్లు రాక పథకానికి దరఖాస్తు చేసుకోలేమోనని నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళన చెందుతున్నారు.

## సర్వజన సదస్సును జయప్రదం చేయండి : చైర్మన్



**నడిగూడెం ,మార్చి 27 ,ప్రజా జ్యోతి:**నేడు మండలంలోని రత్నవరం రైతు వేదిక నందు ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్ననడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ సభ్యుల సర్వసభ్య సమావేశం సర్వజన సదస్సు ను జయప్రదం చేయాలని చైర్మన్ కొల్లు రామారావు శుక్రవారం తెలిపారు. రైతులు, ప్రజలు సమావేశంలో పాల్గొని సంఘ అభివృద్ధికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

## ఆదర్శ పాఠశాలలో విభిన్న పాఠశాల భాగస్వామ్యం




**నాంపల్లి,మార్చి,27(ప్రజాజ్యోతి):**జడ్.పి.హెచ్.ఎస్ నాంపల్లి, పస్నూర్ పాఠశాలల విద్యార్థులు గురువారం ఆదర్శ పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్ ఒకేషనల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, క్రమశిక్షణనే విజయానికి తొలి మెట్టనీ చెప్పారు. అనంతరం కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన జరుగుతుందని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్దులకు అనేక పథకాల ద్వారా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ పాటలు పాడుతూ, డాన్సులు చేస్తూ విభిన్న పాఠశాలల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు కోటమైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు

**నిడమానూరు, మార్చి 27(ప్రజాజ్యోతి ):** నిడమనూరు మండలం ఇండ్ల కోటయ్యగూడెం పంచాయితీ పరిధిలోని శ్రీ కోటమైసమ్మ దేవాలయంలోని హుండీని తెరిచి శుక్రవారం దేవాదాయ ,ధర్మాదాయ శాఖ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ సమక్షంలో లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.ఈసందర్భంగా దేవాలయ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ మాట్లాడుతూ01 సెప్టెంబర్ 2024 నుంచి 27మార్చి 25 వరకు 208 రోజుల వరకు భక్తులు సమర్పించిన కానుకలు లెక్కింపు నిర్వహించనున్నట్లు దేవాలయ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చెవిటి ఆంజనేయులు, సిబ్బంది విఠలేశ్వర్,కె.రాజు, రమణయ్య, యాదయ్య, కొటేశ్, సాయి, సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు

# టోల్ ప్లాజా నూతన భవనం ప్రారంభించిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి





**మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):**మాడుగులపల్లి మండల కేంద్రంలో నార్కెట్ పల్లి- అద్దంకి ( నామ్ ఎక్స్ ప్రెస్ వే ) వారు నూతనంగా నిర్మించిన టోల్ ప్లాజా భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి గురువారం హాజరయ్యారు. అనంతరం ఆయన క్యూబ్ హైవే సి ఓ ఓ డాక్టర్ భగవాన్ రాజు తో కలసి రిబ్బన్ కట్ చేసి బిల్డింగ్ను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. యాక్సిడెంట్ జోన్లను కూడా గుర్తించి ప్రమాదాలు నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం వంటి పనులు హర్షనీయమన్నారు. అదేవిధంగా హైవే రోడ్డు ఎక్కడైనా మరమ్మత్తులకు పర్యవేక్షించుకొని వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాచూసుకుంటున్నారని దీంతో హైవే పై ప్రయాణం సాఫీగా కొనసాగటం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వర రావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఈ గణేష్, టి ఎల్ శ్రీనివాసరావు, రీజనల్ హెడ్ కృష్ణారావు, ప్రాజెక్ట్ హెడ్ శ్రీకాంత్ బాబు, డిప్యూటి ప్రాజెక్ట్ హెడ్ ప్రసాద్, సీనియర్ మేనేజర్ ముకేష్,ప్లాజా మేనేజర్ వెంకటేశ్వర్లు , మేనేజర్స్ రాము ,షాదుల్లా ,మల్లేష్,నరేష్, నామ్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

**- ఐక్యతకు, సోదర భావాలకు ఆదర్శంగా నిలుస్తున్న రంజాన్ మాస ఇఫ్తార్ విందులు**

**- శెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ప్రారంభించిన స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎం.డి జబ్బర్**



**కోదాడ టౌన్, మార్చ్ 27 (ప్రజా జ్యోతి):** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికలుగా నిలుస్తాయని స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎం.డి జబ్బర్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని 26 వార్డు రోశమ్మ గారి వీధిలో శెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐక్యతకు సోదర భావానికి రవికుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఉపవాస దీక్షకుల దీవెనలు ప్రజలందరికీ ఉంటాయన్నారు. దానధర్మాలకు రంజాన్ మాసం ప్రతీక అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్తార్ విందు నిర్వాహకులు శెట్టి రవికుమార్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు అంజయ్య నాయకులు పందితిరపయ్య, దొంగరి శీను స్థానిక వార్డు మైనార్టీ నాయకులు, రవికుమార్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అన్నదాన కార్యక్రమం



**చౌటుప్పల్, మార్చి 27 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం 25వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా స్వామి కి పోసిన ఒడిబియ్యాన్ని ఒండి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం,ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్,గౌరవ అధ్యక్షుడు గుజ్జులా సురేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, బడుగు మాణిక్యం,కమిటీ సభ్యులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉప్పాగుల శ్రీను, ఉదరి శ్యామ్,ఎలుకరాజు మల్లేష్ (నాగరాజు),కానుగు శేఖర్,తూర్పునూరి మల్లేష్ గౌడ్,తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,నకరకంటి శ్రీశైలం, చెవగొని మహేష్ గౌడ్,ఉయ్యాల పల్లవి,బడుగు పద్మ, ఉదారి యాదయ్య,నల్ల గణేష్ యాదవ్, మరియు అన్నదానం పోషకులు ప్రియాంక హాస్పటల్ శ్వేత ప్రియాంక సుధీర్,బాల్యం వెంకటచలపతి, నాంపల్లి శ్రీను, పాల్గొన్నారు.

## బిసి నేత మారంచే ముస్లిం పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

**మిర్యాలగూడ, మార్చి 27, ( ప్రజాజ్యోతి ):-** తండ్రి మారం నాగభూషణం జ్ఞాపకార్థంగా బిసి నేత మారం శ్రీనివాస్ పట్టణం లోని జ్యోతిబాపూలే భవనంలో రంజాన్ మాసం సందర్భంగా గురువారం సేవా కార్యక్రమం నిర్వహించారు.తల్లి మారం రామ్ బాయమ్మ తో కలిసి పేద ముస్లింలకు రంజాన్ కిట్లు అందజేశారు మారం శ్రీనివాస్ విద్యుత్ శాఖలో ఉద్యోగం చేసుకుంటూ కొద్దిపాటి సమయంలో నిత్యం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, సీనియర్ జర్నలిస్టు హమీద్, ఆలిండియా కిసాన్ సభ నాయకులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది మారం శ్రీనివాస్ ఇలా పేదలకు రంజాన్ కిట్లు అందించిమతసామరస్యాని చాటడం అభినందనీ యమన్నారు.కార్యక్రమంలో హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్

**-సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి**

**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**హుజూర్ నగర్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం పంపిణి చేసేందుకు ఉగాది (మార్చి 30) న హుజూర్ నగర్ పట్టణంకు సీఎం విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని, పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు రేపటిలోగా పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం మంత్రి ఉత్తమ్ క్యాంప్ ఆఫీస్ నందు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలుసూచనలు చేశారు. సన్నబియ్యం పంపిణి కోరకు లబ్ధిదారుల ఎంపిక చేసి సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్ఈడి స్క్రీన్ ప్రజలు తిలంకించె ప్రాంతాలలో పేట్టాలన్నారు. ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పోలీసు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజలకి కేజీకి 40 రూపాయల చొప్పున కొని దొడ్డు బియ్యం పంపిణి చేయటం వల్ల 8 వేల కోట్లు ఖర్చుపెట్టిన వాటిని ప్రజలు తినకుండా దుర్వినియోగం అయ్యాయని అందుకే ముఖ్యమంత్రితో కలిసి మాట్లాడి సన్న బియ్యం పంపిణి చేస్తే తింటారని అలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సన్నబియ్యం పంపిణి వల్ల తెలంగాణ రాష్ట్రములో 84 శాతం మందికి లబ్ది చేకూరుతుందని ప్రతి ఒక్కరు సన్నబియ్యం తింటారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజలు అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వేణుమాధవరావు, డి ఎస్ ఓ రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీయూ మూడో సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించిన యాకమ్మ

**యూనివర్సిటీ టాపర్ కు పది వేల చెక్ అందజేసిన మహర్షి డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్**

**విద్యార్థుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందిస్తాం మహర్షి డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(ప్రజాజ్యోతి):** ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించి యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన కళాశాల విద్యార్థిని యాకమ్మకు రూ.10వేల చెక్కును అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ సెమిస్టర్ లో నైనా 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, రూ.10వేలు అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు.గతంలో తాము ప్రకటించిన విధంగానే 10కి 10 జీపీఏ సాధించిన యాకమ్మకు పదివేల రూపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు.చదువులో ప్రతిభను కనబరిచే విద్యార్థులకు తాము అండగా ఉంటూ మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు.యూనివర్సిటీ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం


**- టిపిఎస్పి అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్**

**మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):** పంచాయతీ కార్యదర్శుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ వైఖరిని అభినందిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ ( టి పి ఎస్ పి) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ గురువారం స్థానికంగా మాట్లాడుతూ2019 లో నియామకం అయినా జూనియర్ పంచాయతీ కార్యదర్శు లను నాలుగేళ్లు దాటిన అందరిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తున్న సంగతి తెలిసిందేఈ నేపథ్యంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా ఇప్పటికే రెగ్యులర్ అయిన వారికి గత ప్రభుత్వం ఎఫెక్టివ్ డేట్ ఇవ్వకుండా రెగ్యుల రైజ్ చేయడంవారి భవిష్యత్తు లో సర్వీస్ కి సంబందించిన ఇబ్బందు లు ఏర్పడతాయన్నారు. ఈ అంశాన్ని తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించడం జరిగింద న్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వంఈ సందర్భంగా ఎఫెక్టివ్ తేదీకి సంబంధించి చర్యలు తీసుకోవాలంటూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమన్నారు. కార్యదర్శుల సమస్యలపై ప్రభుత్వ సానుకూల దృక్పథంతో స్పందించిన సియం రేవంత్ రెడ్డి కి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# గ్రామదేవతలను ప్రతి ఒక్కరూ పూజించుకోవాలి.

**:-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.**



**మునగాల మార్చి 27 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామదేవతలను పూజించుకోవాలని, అలా చేయడంవలన గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తక్కెలపాటి సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే సామెల్, ఆలయ కమిటీ సభ్యులు పల్లపు సతీష్ ,పల్లపు శ్రీరాములు, పల్లపు చిన్న నాగరాజు, పల్లపు పెద్ద నాగరాజు, పల్లపు వెంకన్న, మైసయ్య , పల్లపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సదస్సు



**పెన్ పహాడ్ మార్చి 27(ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సోషల్ ఆడిట్ మండల అభివృద్ధి అధికారి జంజనాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగినది. సామాజిక తనిఖీ సోషల్ ఆడిట్ కు సూర్యాపేట జిల్లా అడిషనల్ పిడి శిరీష ముఖ్య అతిథిగా పాల్గొని రికార్డులను సంబంధిత అధికారులతో పరిశీలించారు. 21 ,3, 2025 నుండి 26 ,3, 2025 వరకు గ్రామాలలో 2023 నుండి 2024 వ ఆర్థిక సంవత్సరం చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు గాను కూలీలకు వివిధ సంవత్సరాలలో మొత్తం 8 కోట్ల 9 లక్షల 60 వేల 364 రూపాయలు వివిధ పనులు చేసిన ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలియజేసారు. వివిధ పనులలో జరిగిన పొరపాట్లలో రికవరికై మండలంలో వివిధ గ్రామాలలో జరిగిన పొరపాట్లకు ఒక లక్ష 39 వేల 134 రూపాయలు రికవరీ కి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ఆషారాణి, అంబులెన్స్ మాన్ లచ్చిరాం నాయక్, మండల అభివృద్ధి అధికారి జన్జనాల వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సోషల్ ఆడిటర్ ఎస్సార్ పి సాయిలు, ఎస్ టి ఎం, ఏపీఓ రవి, టిఏ లు ఏక స్వామి, అనూష, రామ్ కుమార్, బుచ్చన్న, వెంకటేశ్వర్లు, ఈసీ సంద మహేష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల ప్రజా పరిషత్ అధికారుల బృందం పాల్గొన్నారు.

# ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ కళాకారులకు ఘనంగా సన్మానం



**మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):** మార్చ్ 27 ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా గురువారం రవీంద్ర భారతి హైదరాబాదులో అద్భుతంగా వేడుకలు నిర్వహించినారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను సన్మానించినారు. సీనియర్ కళాకారులు నల్లగొండ జిల్లా నుండి గ్యారా సాయిలు, నాటక సమాజాల సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శి పరిమి రామావతారం, జి.ఎల్ కుమార్ లను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్ర రావు, అధ్యక్ష, కార్యదర్శులు నాటక అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్ తెలంగాణ రాష్ట్రం నుండి నాటక కళాకారు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

**-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.**



**మునగాల మార్చి 27 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం కోదండరామపురం గ్రామంలో కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో విడుదలైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వేస్తున్న సిసి రోడ్డుకు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సామెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, సుంకి లక్ష్మారెడ్డి, బొబ్బిలి వెంకటరెడ్డి, సుంకి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తక్కెళ్ళపాటి సాయి, రమేష్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**- నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ సుదర్శనం**




**మునగాల, మార్చి 27 (ప్రజా జ్యోతి):-** క్రైస్తవ ప్రబోధకుడు, గ్రంథాల పరిశోధకుడిగా పేరొంది హైదరాబాద్ నగర కేంద్రంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా సువార్తికుడిగా పని చేస్తున్న పగడాల ప్రవీణ్ గత మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో రాజమండ్రి సమీపంలో మరణించడం క్రైస్తవ లోకాని కి తీరని లోటని, ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిషప్ డాక్టర్ జె. సుదర్శనం మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు గాని ప్రపంచ వ్యాప్తంగా ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇది మతఛాందసవాదులు చేసిన కుట్రలో భాగమేనని ఆయన దుయబట్టారు. పగడాల ప్రవీణ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిణామాలు మరల పునరావృతం కాకుండా రాష్ట్రంలో క్రైస్తవ మందిరాలకు, క్రైస్తవ పాస్టర్లకు తగు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రైస్తవ మీడియా కన్వీనర్ జె జె శామ్యూల్ సన్, మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు ఆదాము, సామ్యూల్ పీటర్, మండల సామాజిక కార్యకర్త గంధం సైదులు, కోదాడ టాన్ అధ్యక్షులు పి. పాల్ చారి, మోతే మండల అధ్యక్షులు ఎల్. లాజర్, పాస్టర్లు డేవిడ్ రాజు, జె. లుకా, వసంత్, ఓబద్య, ఎం. రాజేష్, జె. సమూయేలు, అబ్రాహాము రాజు, రక్షకన్, విలియమ్స్, ఇ. ఉదయ్, క్రైస్తవులు, యూత్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు భూమిని పరిశీలించిన శాస్త్రవేత్తలు



**మఠంపల్లి మార్చి 27 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు సర్వే నెంబర్ 247 ప్రభుత్వ భూమిని పరిశీలించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వ భూమిని పరిశీలించి కలెక్టర్ కు నివేదించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లారెడ్డి కంట్రోల్లో ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ రాజేందర్ నగర్ మరియు కోఆర్డినేటర్ కంప సాగర్ నుండి డాక్టర్ శ్రీనివాసరావు,గడ్డిపల్లి కెవికె నుండి కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్,తాసిల్దార్ లావూరి మంగ, ఏడిఏ రవి నాయక్, ఏవో శ్రీనివాస్, మరియు వ్యవసాయ శాఖ అధికారులు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్

**- ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలి**

**- సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలి**

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**



**నల్గొండ మార్చి 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ, సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు, సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా, నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్, మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు. సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ**





**నల్గొండ మార్చి 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):** విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు బోధించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటుచేసిన నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. గణితం, సైన్స్, సోషల్ ,హిందీ ,ఇంగ్లీష్ సబ్జెక్టులపై వివిధ రకాల ప్రశ్నలను అడిగారు. సరైన సమాధానాలు చెప్పిన పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆయా తరగతి గదులలో విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో జంక్ ఫుడ్ తినవద్దని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ తక్కిన పరీక్షలను బాగా రాయాలని చెబుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని బోధించారు.

# చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలి :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నల్గొండ మార్చి 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ సిబ్బంది రిజిస్టర్ ,ఓపి, ఇన్ పేషెంట్లు, మందులు, ఇతర రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేస్తున్నారా......? ప్రతిరోజు ఎంత మంది ఆసుపత్రికి వస్తున్నారు.....? ఎన్ని గర్భిణీ స్త్రీ కేసులు ఉన్నాయని.....? ప్రశ్నించారు. ఏమైనా సమస్యలున్నాయా.....?అని ప్రశ్నించగా విద్యుత్ సమస్య ఉందని జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా, తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రి ద్వారా నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంచాలని, ఆబార్షన్లను నియంత్రించాలని, అలాంటి వాటిని ప్రోత్సహించొద్దన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకునే విధంగా అర్హులైన జంటలను ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ విజయ ,తదితరులు ఉన్నారు.

# మండలంలో జోరుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాలు

## - బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



**తుంగతుర్తి, మార్చి 27,(ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగను పురస్కరించుకుని.. తుంగతుర్తి మండలంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పార్టీ నాయకులు హాజరయ్యారు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ముస్లింలకు ఖర్జూర పండ్లను తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శమని అన్నారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు మౌలానా అబ్దుల్ వాహబ్, ముస్లిం పెద్దలు జాన్ సార్. మజీద్, వహిద్ అబ్దుల్ అమిర్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్,మాజీ సర్పంచ్ యాకు నాయక్,ఉప్పుల నాగమల్లు,గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ మామిళ్ళగూడెం - ప్రభంజనం...




**మోతె మార్చి27(ప్రజా జ్యోతి):** ఇటీవల విడుదల అయిన జవహర్ నవోదయ విద్యాలయాల 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో విజయ నగార మోగించిన ఆజాద్ కోచింగ్ సెంటర్ – మామిళ్ళగూడెం విద్యార్థులు. కేవలం 60 మంది విద్యార్థులకు మాత్రమే శిక్షణ ఇవ్వగా అందులో 14 మంది విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ జానిమియా , డీన్ అబ్దుల్ ఆజాద్ , ప్రిన్సిపాల్ సఫియా మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయ బృందం యొక్క సమిష్టి కృషిగా కొనియాడారు. ఇక్కడ కేవలం నవోదయ మాత్రమే కాకుండా ఆల్ ఇండియా సైనిక్, రాష్ట్రీయ సైనిక్, ఏకలవ్య సీబీఎస్ఈ ప్రవేశ పరీక్షలకు కూడా పిల్లల్ని సిద్ధం చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. 1993 నుంచి సుమారుగా 33 సంవత్సరాలకు పైగా ఎందరో విద్యార్థులకు నవోదయ, సైనిక్, గురుకుల, ఏకలవ్య , సిబిఎస్ఈ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ నందు సీట్లు సాధించేలా శిక్షణ ఇచ్చిన ఏకైక కోచింగ్ సెంటర్ "ఆజాద్". గత సంవత్సరం లో కూడా 20 నవోదయ సీట్లు, 18 ఆల్ ఇండియా సైనిక్ సీట్లు, 25 రాష్ట్రీయ సైనిక్ సీట్లు 40 కి పైగా ఏకలవ్య సిబిఎస్ఈసీట్లు, సుమారు 100 కు పైగా గురుకుల సీట్లు సాధించామని, కేంద్ర ప్రభుత్వం దళిత విద్యార్థులకోసం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన" శ్రేష్ఠ" ప్రవేశ పోటీ పరీక్షల్లో కూడా ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఇతర రాష్ట్రాల "ఇంటర్ నేషనల్ స్కూల్స్" నకు ఎంపిక కావడం జరిగిందని, ఒక ప్రకటనలో డీన్ అబ్దుల్ ఆజాద్ తెలియజేసారు. అంతే కాకుండాఈ విజయానికి కారణమైన విద్యార్థులను మెడల్ తో సత్కరించి, సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. వచ్చే విద్యాసం వత్సరానికి గాను నవోదయ సైనిక్ కోచింగ్ కొరకు, లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా కరెస్పాండంట్ జానిమియా తెలియజేసారు. సుదీర్ఘ మైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఒక ప్రణాళికను సిద్ధం చేసుకొని విద్యార్థుల గెలుపే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ఈ విద్యాసంవత్సరం ఆల్ ఇండియా ర్యాంకును కూడా కైవసం చేసుకోవడానికి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు యాజమాన్యం తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ సయ్యద్ మియా, ఇంచార్జ్ లు చాంద్ పాషా, గజ్జి సైదులు, ఉపాధ్యాయులు వేముల రమేష్, మల్లేష్ గౌడ్, సునీల్ రెడ్డి, శారదా, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



**సూర్యాపేట టౌన్,మార్చి 27(ప్రజాజ్యోతి):** 2007 లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను,రోడ్లతో సహా 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని,ఆందోళనలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని అక్రమ అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వాణిజ్య భవన్ సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మినారాయణ తెలిపారు.గురువారం వాణిజ్య భవన్ సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి వెళ్ళిన పేదలను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీతో పాటు, జిల్లా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రామోజీ ఫిలింసిటీ వద్ద నాగన్పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందని అన్నారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించి సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని ఆరోపించారు.స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందని అన్నారు . జిల్లా కలెక్టర్, పోలీస్ యంత్రాంగం, స్థానిక ఎంఎల్ఏ జోక్యం చేసుకుని దీనిని పరిష్కరిం చకుండా జాప్యం చేస్తూ, రామోజీ సంస్థకే అనుకూలంగా వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 400 మంది లబ్దిదారులను వారికి ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేసిందనీ, అరెస్టు చేసిన వారిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిత్రం భద్రమ్మ,గోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు



**గరిడేపల్లి,మార్చి 27(ప్రజా జ్యోతి):**
సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్ న గర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఐదవ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఈ ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు ఘననీయంగా పెరగడం వలన ఎక్కువమంది విద్యార్థులు,అదేవిధంగా సమాజంలో ఎన్నో కుటుంబాలు చాలా మంది సైబర్ నేరాల బారిన పడటం జరుగుతుందన్నారు.కాబట్టి ఈ విషయంపై విద్యార్థులు తమ యొక్క కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి,సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవలను ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, యూనిట్- బీ.నాగార్జున, యూనిట్-%××% ఎస్.బాలరాజు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం పేద కుటుంబాలకు
# రంజాన్ తోఫా పంపిణీ

**-పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి**





**సూర్యాపేట టౌన్,మార్చి 27(ప్రజాజ్యోతి):** క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం 36 వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోపా పంపిణీ చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ ఈరోజు తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు రంజాన్ తోపాను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల నమ్మకమని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, అబ్బాస్,మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల పాఠశాలల్లో త్వరగా మధ్యాహ్న భోజనం

### భోజనం తయారీ సిబ్బందికి అధికారుల అనుమతి

మార్చి 27 : టెన్త్ పరీక్షా కేంద్రాలు కొనసాగుతున్న పాఠశాలల్లో 'మధ్యాహ్న భోజనానికి పడిగాపులు' అన్న శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. టెన్త్ పరీ క్షా కేంద్రాలుగా కొనసాగుతున్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సిబ్బందిని ఒంటిగంట వరకు లోపలికి అనుమతించకపోవడంతో ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల తర్వాతే భోజనం విద్యార్థులకు అందుతుందని ఆ కథనంలో పేర్కొనడం జరిగింది. కాగా, సంబంధిత పరీ క్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 12.40 గంటలకు విద్యార్థులతోపాటు.. పరీక్షల కు హాజరైన స్టూడెంట్స్‌కూ భోజనాన్ని అందించాలని.. భోజనాన్ని తయారు చేసే సిబ్బందికి పరీక్షల కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు గుర్తింపు కార్డులు జారీ చేసి వారిని పాఠశాలలకు అనుమతించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.



## డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో
# అవకతవకలు

**డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలు.....**
**ఇంటికి తాళం ఇల్లుకు బేరం...!!**
**ఇల్లు ఉన్నవాళ్లకి ఇల్లు ఇవ్వడంతో తాళాలు తీయక పడబడ్డ ఇండ్లు....!!**
**పట్టించుకోని ప్రస్తుత ప్రభుత్వ అధికారులు......!!**
**స్థానిక మంత్రి కలగ చేసుకొని అనర్హులను తొలగించి అర్హులకు ఇండ్లు కేటాయించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ....!!**



**మోతె మార్చి 27( ప్రజా జ్యోతి ):** గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మోతె మండల కేంద్రం లో అప్పుడు ఉన్న గ్రామ సర్పంచ్ చొరవ కూడా లేకుండా అధికారం ఉందని అహంకారంతో ఇష్టారాజ్యంగా ఇండ్లు ఉన్న వాళ్ళ కే ఇండ్లు పంచి పెట్టింది. గత ప్రభుత్వం మోతె మండల పరిధిలోని గ్రామలైన అప్పన్న గూడెం, విభాలపురం, మోతె,గ్రామాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించింది. ఇందులో భాగంగా మోతే మండల కేంద్రంలోని 90 ఇండ్లను కేటాయించగా అందులో 64 ఇండ్లకును పూర్తి చేసి మిగిలిన 6 ఇండ్ల కు రాడ్ బెండింగ్ చేసి కాంట్రాక్టర్ కు నష్టం వచ్చిందని వదిలేశారు.ఇంత వరకు బాగానే ఉంది. కానీ నిజానికి అర్హులైన లబ్ధిదారులకు అందకుండా పక్కాగా ఇండ్లు ఉండి , వ్యవసాయ భూములు కలిగి ఉన్నవారికి ఇవ్వడం వలన పేద ప్రజలు గవర్నమెంట్ ఇండ్లు మాకు రావా..! వాటికి మేము అర్హులం కామా..! అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని విధాలుగా ఉండి పక్కా ఇల్లు భూమి ఉన్న వారికి ఇల్లు ఇవ్వడంతో ఇల్లు పొందినవారు తమ పాత ఇంటిలో ఉంటూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అమ్ముకుంటున్నటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి.డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచిన మూడు గ్రామాలలో ఇదే తంతు ఉందని మూడు గ్రామాల అర్హులైన పేద ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయి సర్వే నిర్వహించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించాలని మోతె మండల కేంద్రం,అప్పన్నగూడెం,విభలాపురం గ్రామాల పేద ప్రజలు ప్రస్తుత ప్రభుత్వ మంత్రిని ఎమ్మెల్యేని కోరుతున్నారు.



# ఉగాదికి రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ

**-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం**
**-రాజీవ్ ప్రాంగణం లో జరుగు సభను విజయవంతం చేయాలి**
**-రామస్వామి గుట్ట దగ్గర సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు పరిశీలన**
**-రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ**



**హుజూర్ నగర్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** ఉగాదికి రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తారీఖున ఉగాది పండగ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవం కానున్న ఉచిత సన్న బియ్యం పథకం కార్యక్రమానికి ఏర్పాట్ల సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం హుజూర్ నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు ఉగాది పండుగ రోజు హుజూర్ నగర్ లో జరగబోయే భారీ బహిరంగ సభను హుజూర్ నగర్, కోదాడ రెండు నియోజకవర్గాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నదని అన్నారు. ఉగాది పండుగ రోజు నుంచి ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయనున్నమని, గతంలో హుజూర్ నగర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని, ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో పండిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. అదనపు రేషన్ కార్డులు ఏప్రిల్ నుంచి మొదలు పెడుతున్నం. ఉగాది రోజు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభిస్తున్నమన్నారు. రామస్వామి గుట్ట దారిలో ఉన్న సభకు రాజీవ్ ప్రాంగణమని నామకరణం చేశాం. ఉగాది రోజున సాయంత్రం ముఖ్యమంత్రి తో హెలికాప్టర్లో హుజూర్నగర్ పరిధిలోని రామస్వామి గుట్ట దగ్గరకు వచ్చి గుట్ట వద్ద ఉన్న 2100 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు పరిశీలిస్తారు. అనంతరం హెలికాప్టర్ లో రాజు ప్రాంగణానికి చేరుకుంటారు. మాకు వేరే కుటుంబం లేదు మీరే మా కుటుంబం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉగాది రోజున ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు యరగాని నాగన్న గౌడ్, హుజూర్నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, అజీజ్ పాషా, గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

